400) దేసాక్షి / ఆహిరి

ప॥ సోదించి చూడబోతే చూచి మఱపు । వో దేవదేవ మించె నోహో నీమాయ ॥

చ॥ వొక్కటే పదార్థము వూరివారెల్లా జూచితే । గుక్కిళ్ళు మింగించి యాసకొలుపుచుండు ।
మక్కళించందరిలోని మనసులు వేరు వేరో । వొక్కటో యేమనవచ్చు నోహో నీమాయ ॥

చ॥ ధరలో బిడ్డ వొక్కటి తల్లిదండ్రులిద్దరు । తొరలింపువేడుకలై తోచుచుండు ।
పెరిగేటిపుట్టుగులు భేదమో అభేదమో । వొరుల కేమనవచ్చు నోహో నీమాయ ॥

చ॥ కోరేమోక్షమొక్కటే కొలచే దిద్దరినట । చేరె నిన్నలమేల్మంగ శ్రీవేంకటేశ ।
మీరిద్దరు నేకమో మీభావాలు వింతలో । వూరికే యేమనవచ్చు నోహో నీమాయ ॥